ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 31.12.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జనవరి 4న రాష్ట్ర మంత్రి వర్గం పలు కీలక అంశాలపై చర్చిండానికి సమావేశం కానుంది.

2. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసిబి తనపై నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ మాజీ మంత్రి తారక రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. తీర్పు వెలువరించే వరకు అరెస్ట్ చేయవద్దని కోర్టు ఆదేశించింది.

3. తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలన్నింటిని రేపటి నుంచి ఒక రాష్ట్రం – ఒక బ్యాంకు విధానం కింద తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేస్తున్నారు.

4. 2024 సంవత్సరానికి వీడ్కోలు, 2025 సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ జరుపుకునే నూతన సంవత్సర వేడుకలకు రంగం సిద్ధమైంది.

**CABINET:**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జనవరి 4వ తేదిన సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో సమావేశం అవుతుంది. రైతుభరోసా,

భూమిలేని పేదలకు సహాయం, కొత్త రేషన్ కార్డులు, పర్యాటక విధానం మొదలైన కీలక అంశాలపైన మంత్రి మండలిలో చర్చ జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రైతుభరోసా మొత్తాలను సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాలో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. దీనిపై మంత్రి మండలిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తు ప్రక్రియ గురించి కూడా చర్చించవచ్చు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను లబ్దిదారులకు ఇసుక, సిమెంట్, ఉక్కు రాయితీ ధరలపై సరఫరా చేసే అంశం కూడా చర్చకు రావచ్చునని ఆ వర్గాలు పేర్కొన్నాయి. విద్యుత్ కమిషన్, బిసి డెడికేటెడ్ కమిషన్, షెడ్యూల్ కులాల వర్గీకరణ కమిషన్ అంశాలు కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట ఆలయ ప్రత్యేక మండలి ఏర్పాటు గురించి కూడా చర్చిస్తారని భావిస్తున్నారు.

**DESK**

**UTTAM KUMAR:**

2024 సంవత్సరం రాష్ట్రానికి అత్యంత ప్రయోజనదాయకంగా సాగిందని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేసిందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటు పడుతోందని ఆయన తెలిపారు. నీటి పారుదల, పౌర సరఫరాల రంగాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తామని తెలిపారు. ఎక్కువ ఆయకట్టు కలిగిన ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో నీటిని అందించేందుకు ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈరోజు జలసౌధలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి నల్గొండ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిపై సమీక్ష జరిపారు. ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు, ఇంజనీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**DESK**

**KTR:**

ఫార్ములా ఈ రేస్ అంశంలో ఏసిబి తనపై నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి తారక రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. తీర్పు చెప్పేదాక ఆయనను అరెస్ట్ చేయవద్దని కోర్టు ఆదేశించింది. ఆయనను అరెస్ట్ చేయరాదంటు ఇంతకు మునుపు ఇచ్చిన ఆదేశం దీంతో మరింత పొడిగించినట్టు అయింది.

**DESK**

**BANK:**

బ్యాకింగ్ వ్యవస్థను పటిష్ట పరిచే చర్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం

ఒక బ్యాంకు – ఒక రాష్ట్రం విధానాన్ని అమలు చేస్తున్నది. ఈ విధానం కింద తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును రేపటి నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ లన్నింటిని విలీనం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 467 శాఖలు ఈ బ్యాంకు పరిధిలోకి వస్తాయి. 2006వ సంవత్సరం నుంచి తెలంగాణలో నాగార్జున గ్రామీణ బ్యాంకు, సంగమేశ్వర, కాకతీయ, విశాఖ మంజీరా గ్రామీణ బ్యాంకులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు అందిస్తున్నాయి.

**PTC, SR**

**HYDRAA:**

హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్థుల పరిరక్షణ సంస్థ హైడ్రా ఈరోజు ఖాజాగూడ ప్రాంతంలో చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను కూల్చి వేసింది. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, జిహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి పోలీసు బందోబస్తుతో హైడ్రా దుకాణాలు, మొదలైన 20 అక్రమ నిర్మాణాలను కూల్చి వేసింది. ఈ ప్రాంతం గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని నానక్ రామ్ గూడ కిందకు వస్తుంది.

**DESK**

**CBDT:**

రెసిడెంట్ ఇండివిజ్యువల్స్ 2024-25 ఆదాయపు పన్ను రిటర్న్ లను దాఖలు చేసే గడువును ప్రత్యక్ష పన్నుల మండలి **CBDT** జనవరి 15వ తేది వరకు పొడిగించింది. ముందు

నిర్ణయించిన ప్రకారం ఈరోజు గడువు ముగియవలసి ఉంది. దీంతో తమ ఐటి రిటర్న్ లను దాఖలు చేసేందుకు మరో రెండు వారాల వ్యవధి లభిస్తుంది.

**NSD**

**NEW YEAR:**

కాలగమనంలో మరో సంవత్సరం గడిచిపోతోంది. 2024 ముగిసి మరికొన్ని గంటల్లో 2025 నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నాం. 2024 కి వీడ్కోలు పలికి 2025 కి స్వాగతం పలికేందుకు ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. రాత్రి జరుపుకునే నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ సహా రాష్ట్రంలోని రెస్టారెంట్ లు , క్లబ్బులు, పబ్బులూ, రిసార్ట్ లు విందు, వినోద కార్యక్రమాలతో సిద్ధమయ్యాయి. ప్రజలు ఇళ్ల ను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అపార్ట్మెంట్లు , గేటెడ్ కమ్యూనిటీలు కోలాహలంగా మారాయి. ఆలయాలలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ మెట్రో ఈ రాత్రి తన సర్వీసులను 12.30 వరకు పొడిగించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలను నివారించేందుకు తమ వంతు బాధ్యతగా ఈ రాత్రి హైదరాబాద్తో పాటు సైబరాబాద్ , రాచకొండ పరిధిలో 500 కార్లు, 250 బైక్ టాక్సీ లతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ అసోసియేషన్ తెలిపింది. మరో వైపు కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉన్నారు. వేడుకలకను ఒంటిగంట లోపే ముగించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లో రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి తరువాత రెండు గంటల వరకు ఫ్లైఓవర్లను మూసివేస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు మాత్రం తగిన ఆధారాలు చూపిస్తే పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ మీదకి అనుమతిస్తారు.

**DESK**

**SINGARENI:**

మాజీ ప్రధానమంత్రి, దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప దినాలు కొనసాగుతున్నందున ఆయన గౌరవార్థం సింగరేణి బొగ్గు గనుల సంస్థ పరిధిలోని ఆరు జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం లేదని ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం తెలిపారు.

**PTC, MCRL**

**SC:**

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై స్వీకరించిన దరఖాస్తులన్నిటిని సమగ్రంగా క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. షెడ్యూల్ ఉపకులాల వర్గీకరణపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ కులాలు కుల సంఘాలు , వ్యక్తులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. పలువురు దరఖాస్తులను కమీషన్ కు సమర్పించారు. దరఖాస్తులన్నిటినిపై పూర్తిస్థాయిలో అధ్యాయనం చేస్తామన్నారు. దాదాపు 450 మంది వ్యక్తిగతంగా కుల సంఘాల పరంగా దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల పరిధిలో కమిషన్ విస్తృతంగా పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తుందని తెలిపారు. ఇప్పటికే 8 జిల్లాలు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు.

**STRINGER, MBNR**

**WATER:**

యాసంగి పంటలకు దిగువ మానేరు జలాశయం నుంచి కాకతీయ కాలువ ద్వారా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి నీటిని విడుదల చేశారు. ఈ సీజన్ కు 44.480 క్యూసెక్కుల నీటని విడుదల చేసేందు ప్రణాళిక రూపొందించినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేశ్ తెలిపారు. మార్చి 31 వరకు 6 లక్షల 97 వేల 708 ఎకరాల విస్తీర్ణానికి రోజుకు 4 వేల క్యూసెక్కుల నీటని విడుదల చేస్తామన్నారు.

**PTC, KNR**

**SRIRAM SAGAR:**

శ్రీరాం సాగర్ జలాశయం నుంచి ఇందిరమ్మ వరద కాలువకు ఈరోజు
2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు నీటి పారుదల శాఖ పోచంపాడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చక్రపాణి తెలిపారు. యాసంగి పంటల కోసం మధ్య మానేరు జలాశయానికి ఈ నీటిని విడుదల చేస్తున్నందున కాలువ వెంట ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

ఆయన సూచించారు. నీటిని పొదుపుగా పంటలకు వాడుకోవాలని కూడా ఆయన ఆయకట్టు రైతులకు విజ్ఞప్తి చేశారు.

**PTC, MCRL**

**FLYOVER:**

పెద్దపల్లి - కూనారం రైల్వే పై వంతెన పనులు వేసవి రాకముందే పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రహదారులు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈరోజు ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. 119 కోట్ల 50 లక్షల రూపాయల ఖర్చుతో పెద్దపల్లి-కూనారం రైల్వే పై వంతెనను ప్రభుత్వం నిర్మిస్తున్నది.

**PTC, PP**

**BAN:**

సంక్రాంతి సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లాలో పతంగులు ఎగుర వేసేందుకు వాడే చైనా మాంజాను నిషేధిస్తున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ ఎన్ ప్రేమలత ప్రకటించారు.

**PTC, RS**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 31st DEC, 2024**
**JNR:HR (Released at 16:07) PAGE NO: 01**

**CABINET:** The Telangana state cabinet meeting, chaired by Chief Minister Revanth Reddy, is scheduled to be held on January 4 at 4 PM in the Secretariat. Key topics likely to be discussed in the meeting is include Rythu Bharosa, cash assistance for landless poor, new ration cards, and the tourism policy. Chief Minister Revanth Reddy has already announced that the Rythu Bharosa funds will be credited to farmers' accounts after Sankranti, and the cabinet is expected to take a decision on this matter. Discussions are also anticipated regarding the income limit and application process for new ration cards. The proposal to supply sand, cement, and steel at subsidized rates for beneficiaries constructing Indiramma houses might also come up for discussion. The cabinet may deliberate on reports from the Electricity Commission, BC Dedicated Commission, and SC Categorization Commission.There is also speculation that a decision could be

made on establishing a special board for the Yadagirigutta temple, similar to the TTD (Tirumala Tirupati Devasthanams) model.(DESK) 16

**UTTAM KUMAR:** Telangana Irrigation Minister Uttam Kumar Reddy stated that 2024 has been highly beneficial for the state and that the government has worked effectively for the welfare of the people. He emphasized that the government is moving forward with sincerity in fulfilling the promises made to the public. He highlighted that complete transparency is being implemented in the Irrigation and Civil Supplies Departments. Plans are being executed to provide irrigation water to larger ayacut areas at minimal cost. Minister Uttam, along with Minister Komatireddy Venkata Reddy, reviewed the irrigation projects in the Nalgonda Lok Sabha constituency at Jala Soudha. Public representatives, senior officials, and engineers participated in the review meeting.(DESK) 10

**WATER:** For the Yasangi season, water for irrigation was released from the Lower Manair Dam to the ayacut through the Kakatiya Canal by Karimnagar District Collector Pamela Satpathy. According to SE Ramesh, a plan has been prepared to release a total of 44.480 TMC of water for the season. He stated that 4,000 cusecs of water would be released daily until March 31, covering a total of 6,97,708 acres. Water release to areas under Zone 1 and Zone 2 will follow an on-and-off pattern.(PTC-KNR) 7



**SRIRAMSAGAR:** Irrigation Department's Pochampadu Executive Engineer Chakrapani stated that 2,000 cusecs of water were released today from the Sriram Sagar Reservoir into the Indiramma Flood Canal. As water is being released through the flood canal from the Sriram Sagar Project to the Mid-Manair Reservoir for the Yasangi crop, he urged residents along the canal to remain vigilant. He also requested all ayacut farmers to use the irrigation water judiciously and avoid wastage.(PTC-MCRL) 7

**FLYOVER:** Peddapalli District Collector Koya Sri Harsha has instructed the R&B officials to complete one side of the Peddapalli-Kunaram Railway Flyover Bridge and make it operational for the public before the upcoming summer. Today, he inspected the ongoing construction work of the flyover. The government is building the Peddapalli-Kunaram Railway Flyover Bridge at a cost of ₹119.50 crore.(PTC-PP) 5

**BAN:**On the occasion of Sankranti, Rajanna Sircilla District Principal Judge N. Premalatha announced the ban on Chinese manja (kite thread) in the district. She unveiled a poster highlighting the prohibition. Speaking at an awareness seminar,

she stated that Chinese manja is hazardous and warned that legal action would be taken against anyone found selling or purchasing it.(PTC-RS) 5

**BANK:** As part of strengthening the banking system, the central government is implementing the “One State - One Regional Bank” initiative. Under this, all branches of the Andhra Pradesh Grameena Vikas Bank (APGVB) in Telangana will be merged into the Telangana Grameena Bank starting tomorrow. Across the state, 467 branches of APGVB will operate as Telangana Grameena Bank from tomorrow. Since 2006, the Telangana Grameena Bank has been providing services by merging five rural banks in Telangana—Nagarjuna Grameena Bank, Sangameshwara, Kakatiya, and Visakha Manjeera Grameena Banks.(PTC-SR) 8

**CHILD:** Asifabad District Child Protection Officer Mahesh has announced that the Operation Smile program will be conducted for a month starting tomorrow to eradicate child labor in the district. He stated that inspections will be carried out at railway stations, bus stands, factories, commercial establishments, and other locations to identify children working as child laborers. (PTC-ASFB) 5



**SINGARENI:**Singareni Collieries Company Limited (SCCL) CMD Balaram announced that New Year celebrations across six districts across Singareni have been canceled as a mark of respect following the demise of former Prime Minister Manmohan Singh.(PTC-MCRL) 4

**CBDT- IT RETURN:**The Central Board of Direct Taxes has extended the last date to 15th January for furnishing belated and revised return of income for the Assessment Year 2024-25 in the case of resident individuals. Actually,today was the last date for the taxpayers to file belated and revised Income Tax Returns. The move will provide two additional weeks to the taxpayers to revise and complete their IT return filings. (NSD) 6

**JITENDRA SINGH:** Union Minister of State for PMO, Atomic Energy and Space Dr Jitendra Singh has said that year 2024 has been an important year for Indian Space sector. Addressing media in New Delhi, Singh said, the first day of the year began with launch of XPoSat then Aditya L1 Mission was inserted in its targeted halo orbit, the country celebrated it's maiden National Space Day in August and yesterday SpaDeX Mission was launched by ISRO. He said, in between so many trials have happened for the Gaganyan which is in the pipeline. Singh said, the trials are almost now through and the dress rehearsal with a female robot will happen sometime next year. (NSD) 9

**MAKE IN INDIA:** In the last 10 years, the Make in India initiative has worked as a pivotal step in India's nation-building efforts. Launched on 25th September 2014

by the Prime Minister, this scheme has completed a landmark decade of empowering India to become a global manufacturing hub. The program was aimed at revitalizing the manufacturing sector, enhancing job creation, and boosting the country's economy by fostering local production. Now with the Make in India 2.0 phase encompassing 27 sectors, the program continues to drive forward with significant achievements and renewed vigour, reinforcing India's position as a major player in the global manufacturing landscape. (NSD) 9



**KTR:** The High Court has reserved its judgment on the quash petition filed by former minister Taraka Rama Rao, seeking to dismiss the case registered by the ACB regarding the Formula-E race issue. The court has instructed that Taraka Rama Rao should not be arrested until the judgment is delivered. The court has extended the interim orders previously issued, directing that KTR should not be arrested.(DESK) 5

**HYDRAA:** A team of Hyderabad Disaster Response and Asset Protection Agency (HYDRAA), Serilingampally revenue and GHMC officials conducted a demolition drive in the full tank level (FTL) limits and buffer zone areas of the Khajaguda lake today. About 20 illegal structures, including shops were razed down amid tight security and police bandobast. According to the officials, the structures stood on a two-acre area of land near the FTL limits of the Khajaguda lake resulting in blockage of natural flow of flood water into it. It comes under the Nanakramguda village of the Greater Hyderabad Municipal Corporation (GHMC) limits.(DESK)8

**NEW YEAR:** Another year is passing with the passage of time. As 2024 ends, we are just a few hours away from entering the new year, 2025. People are eagerly waiting to bid farewell to 2024 and welcome 2025. Restaurants, clubs, pubs, and resorts in the state, including in Hyderabad, are ready for the New Year celebrations with feasts and entertainment programs. People have decorated their homes with electric lights. Apartments and gated communities are worn festiv look. Special prayers have been arranged in temples. Hyderabad Metro has extended its services until 12:30 AM tonight. To prevent drunk driving accidents, Telangana's Four-Wheelers Association announced that it will provide free travel services tonight with 500 cars and 250 bike taxis in Hyderabad, Cyberabad, and Rachakonda areas. On the other hand, the police are fully alert to ensure that no untoward incidents occur during the New Year celebrations. They have clearly stated that the festivities should conclude by 1 AM. In Hyderabad, flyovers will be closed from 10 PM to 2 AM. However, passengers traveling to the airport will be

allowed on the P.V. Narasimha Rao (P.V.N.R.) Flyover if they provide appropriate proof.(DESK) 16



**SC:** Dr. Shameem Akhtar, Chairman of the State SC Single-Member Commission, has stated that all applications received regarding the sub-categorization of Scheduled Castes (SC) will be thoroughly compiled and a report will be submitted to the government. He conducted a public inquiry at Mahabub Nagar collector's office and taken applications from SC communities and individuals of combined district regarding the categorization of sub-castes Nearly 450 applications were submitted, both individually and from caste organizations. Dr. Shameem Akhtar further mentioned that the Commission is extensively touring the 10 combined districts in the state to gather opinions, with visits to 8 districts already completed. (STRINGER-MBNGR) 9

**HEADLINES**

1. Telangana Cabinet is likely to take decisions regarding Rythu Barosa and cash assistance for land dispute on 4th January.
2. The High court has reserved its judgement on quash petition filed by former minister Taraka Rama Rao seeking to dismiss ACB case on formula E race and ordered not to arrest him until the judgement is delivered.
3. All branches of AndhraPradesh Grameen Vikas Bank in Telangana will be merged into the Telangana Grameen Bank from tomorrow under the initiative of one State one Rural Bank.
4. All set for the New Year bash tonight to bid farewell to 2024 and welcome 2025.

**ORDER**

CABINET – UTTAM KUMAR – KTR - BANK – HYDRAA – IT RETURN – JITENDRA SINGH (URDU) -

**BREAK**

NEW YEAR – SINGARENI – SC - WATER – SRI RAM SAGAR – FLYOVER – BAN – CHILD – MAKE IN INDIA - OTHER ITEMS IF ANY….